31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

### -జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 15:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో -2లో

## కరీంనగర్‌లో పాస్ పోర్ట్ కేంద్రం అప్ గ్రేడ్

**-ఇకపై ప్రతిరోజు 500 స్లాట్లకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటా**

**-నూతన భవనంలో సేవల ప్రారంభం సందర్బంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ**

**హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగం లోని ముఖ్యంశాలు ఈ కింది విధంగా వున్నాయి.ఒకప్పుడు పాస్ పోర్ట్ పొందాలంటే నెలల సమయం పట్టేది. బ్రోకర్లకు పెసలు ఇవ్వాల్సి వచ్చేది ఇప్పుడు ఆ సమస్య లేదు.తెలంగాణలో 5 పాస్ పోర్టు సేవా కేంద్రాలుంటే అందులో కరీంనగర్ ఉంది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ వల్ల 2014లో ఈ కరీంనగర్ పాస్ పోర్టు సేవా కేంద్రం నుండి సేవలు ప్రారంభమైనయ్. ఈ ప్రాంత ప్రజల పెరుగుతున్న ఆకాంక్షలను తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తాంది. పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని 2022లో దీన్ని పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రంగా అభివృద్ధి చేసుకున్నం. నిన్నటి వరకు ఉన్న భవనంలో కొన్ని ఇబ్బందులుండేవి. పరిమితమైన సౌక ర్యాలు మాత్రమే ఉండేవి. పాస్ పోర్టు సేవలకోసం వచ్చే ప్రజలు కొంత ఇబ్బం దిగా ఫీలయ్యేవారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు 7 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఫార్చ్యూన్ మాల్‌లో పాస్ పోర్టు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇకపై ప్రజలకు, ఇక్కడి స్టాఫ్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. పాస్‌పోర్ట్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే అవకాశం ఏర్పడింది. ఎందుకంటే ఈ కొత్త భవనంలో విస్తారమైన వెయిటింగ్ హాలు ఉంది. చిన్నపిల్లల సంరక్షణ గది, పార్కింగ్ సౌకర్యం, వీల్‌చైర్ వంటి అనేక సౌకర్యాలున్నాయి. ప్రతి వర్గానికి గౌరవప్రదంగా, సులభంగా సేవలు అందుబాటులోకి వస్తాయి.కరీంనగర్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఇప్పటికే ప్రతి రోజు సగటున 230 శ్లాట్లను నిర్వహిస్తోంది. ఈ సంఖ్యను 500 కు పెంచేలా చర్యలు తీసుకుంటాం. ఈ కొత్త భవనం ద్వారా మరింత సామర్థ్యంతో పని చేసి, విద్య, ఉపాధి, వ్యాపారం లేదా వ్యక్తిగత కారణాల కోసం విదేశాలకు వెళ్లదలచిన యువతకు, వృత్తి, వ్యాపారుల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించే అవకాశం ఏర్పడింది. కరీంనగర్ మధ్యలో ఉండటం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలకు ఇక్కడికి చేరుకోవడం సులభం అవుతుంది. తద్వారా భవిష్యత్తులో పాస్‌పోర్ట్ సేవల ప్రధాన కేంద్రంగా కరీంనగర్ మారే అవకాశాలున్నాయి. అందుకు అనుగుణంగా స్లాట్లను పెంచేలా చర్యలు తీసుకుంటా. రాష్ట్ర ప్రభుత్వం స్థలమిస్తే -2లో

### లింక్ రోడ్డును ప్రాధాన్యతతో

## పూర్తి చేయాలి



**-కలెక్టర్‌ను కోరిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 15 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్.ఎల్ గార్డెన్ నుండి చింత కుంట మీదుగా గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే లింక్ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరుతూ సోమవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను కలిసి వినతిపత్రం అందించారు. జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్లో ప్రస్తుతం 60 ఫీట్లతో ఆమోదం పొందిన ఉన్న ఈ రోడ్డుకు ఏ విధమైన మార్క్ అవుట్ ఇవ్వకపోవడంతో మాస్టర్ ప్లాన్ అలైన్మెంట్ను అతిక్రమిస్తూ భవన నిర్మాణాలు చేపట్టడంతో భవిష్యత్తులో రోడ్డు నిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, జగిత్యాల పట్టణానికి మంజూరైన ప్రత్యేక నిధులతో రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి నిర్మాణంతో పాటు ఆర్ అండ్ బి ప్రమాణాలతో లింక్ రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యతతో అంచనాలు రూపొందించి వెంటనే పనులు ప్రారంభించేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు


**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 15 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

### ప్రయాణికుల సౌకర్యార్థం

## వందే భారత్ మంచిర్యాలలో హాల్టింగ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 15 :** ప్రయాణికుల సౌకర్యార్థమే మంచిర్యాలలో వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ హాల్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం మంచిర్యాల రైల్వే స్టేషన్లో నాగపూర్ సికింద్రాబాద్ల మధ్య నడిచే వందే భారతి ఎక్స్ప్రెస్ రైలు ను హాల్టింగ్ జెండా ఊపి కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ మరియు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీలు ప్రారంభించారు. తాను పార్లమెంట్లో చేసిన పోరాట ఫలితంగానే తన కృషితోనే నేడు మంచిర్యాలలో వందే భారత్ ఎక్స్ప్రెస్ ఆగడం జరిగిందని అన్నారు. తన తండ్రి తాత ల అడుగుజాడల్లో నడుస్తూ వారు ఎలా అయితే రైల్వే హాల్ ల కోసం పోరాడారు నేను సైతం పోరాడుతున్నానని అన్నారు. వందే భారత్ హాల్టింగ్ కల్పించినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవకు వంశీకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పెద్దపెల్లి ఎంపీగా ఉన్నప్పుడు వందరోజుల్లో సికింద్రాబాద్ బెల్లంపల్లి ఇంటర్సిటీని ప్రారంభించాలని అన్నారు. రామగుండం కేతనపల్లిలో రెండు ఫ్లై ఓవర్లు బ్రిడ్జిలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.శబరి భక్తుల కోసం కేరళ ఎక్స్ప్రెస్ ని హాల్టింగ్ కల్పించామని స్పష్టం చేశారు. అలాగే రామగుండం లో పదివేల కోట్ల వ్యయంతో ఫర్టిలైజర్ కార్పొరేషన్ ప్రారంభించడం జరిగిందని అన్నారు .

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సుజిత్‌రావు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి మండలం వేంపేట,సెప్టెంబర్ 15 :** గ్రామానికి చెందిన న్యాయవాది, మాజీ సర్పంచ్ మారంపెల్లి శ్రీనివాస్ ఇటీవల కాలంలో మరణించగా ఈరోజు వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలిపిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ గోరుమంతుల ప్రవీణ్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, సమల గంగాధర్,వెంకట గిరి,ఎండి జాఫర్,సాయి,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,సెప్టెంబర్ 15 :** జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన బి.రాజా గౌడ్‌ను సోమవారం జగిత్యాల జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.వకీల్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో షాదాబ్ హకీమ్,తహసీల్దార్లు కృష్ణచైతన్య, వరప్రసాద్, వహీద్, మహముద్, మునీందర్, సోహేల్, ప్రదీప్, శ్యామ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో ఉచిత వైద్యశిబిరం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 15 :** భీమారం మండల కేంద్రంలో సోమవారం కొద్దినేని సురేందర్ రావు ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి 41 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి, వారిని రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. అనంతరం 120 మందికి సుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వోద్దినేని వారిచరణ్ రావు, జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ కోదండరాం, వైస్ ప్రెసిడెంట్ భద్రశం, విశ్రాంత ఫారెక్స్ ఆఫీసర్ వోద్దినేని పురుషోత్తం, మనోజ్ కుమార్, పిహెచ్సి బృందం, చెక్కపల్లి రఘు, దీపక్, పరమేష్, సంజీవ్ అర్జున్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విశ్వకర్మ వ్రతం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, సెప్టెంబర్ 15 :** గొల్లపల్లి మండల కేంద్రంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం త్వష్టబ్రహ్మ పూజ మంటప పూజలు, సాముహిక విశ్వకర్మ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు విషేకర్మ సూక్తంతో మహదాశీర్వచనం,తీర్థ ప్రసాదాలు ,మహా అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలభక్తుల కిషన్,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, సోలుకల రాజగణేష్, దేవరకొండ కర్ణాకర్,కార్యవర్గ కమిటీ సంఘ సభ్యులు, గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పాస్‌పోర్ట్ కేంద్రం అప్ గ్రేడ్

**మొదటి పేజీ తరువాయి...** పర్మినెంట్ బిల్డింగ్ కట్టించేలా చర్యలు తీసుకుంటా ఈరోజు ఈ భవనంలో ఇంత త్వరగా మార్చుకోగలిగామంటే అందుకు ప్రధాన కారణం తెలంగాణ రీజనల్ పాస్‌పోర్టు అధికారి శ్రీమతి జొన్నలగడ్డ స్నేహజ. 8 నెలల గర్భవతిగా ఉంటూ కూడా కష్టపడి పనిచేస్తూ అందరినీ కో ఆర్డినేట్ చేయడంవల్లే ఇయాళ ఈ నూతన భవనంలో పాస్ పోర్టు సేవలను ప్రారంభించుకోగలుగుతున్నాం. ఆమె అనేక సంస్కరణలు చేపట్టారు. ఒకప్పుడు పాస్ పోర్టు రావాలంటే నెలల తరబడి సమయం పట్టేది. తత్కాల్ కింద కూడా చాలా రోజులు పట్టేది. కానీ ఇప్పుడు తత్కాల్ కింద అప్లయ్ చేసుకుంటే 1, 2 రోజుల్లోనే పాస్ పోర్టు వస్తోంది. జనరల్ గా అప్లయ్ చేసుకుంటే 10 రోజుల్లోపే పాస్ పోర్ట్ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. డిజిటలైజెషన్ చేసి ఈ పాస్ పోర్టు జారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకుంటూ verification ప్రక్రియను వేగవంతం చేయడంలోనూ స్నేహజ ముందున్నారు. ఫలితంగా పాస్ పోర్టుల జారీలో హైదరాబాద్ టాప్ 5లో నిలిపారు. ప్రజల్లో నమ్మకం పెంచగలిగారు. గత ఏడాది (2024) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 9.02 లక్షలకుపైగా దరఖాస్తులను (పాస్‌పోర్ట్ జారీ, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు మరియు ఇతర సేవలు) విజయవంతంగా పూర్తి చేయగలగడం గొప్ప విషయం. ఈ విషయంలో పాస్ పోర్ట్ సిబ్బంది అందిస్తున్న సేవలు, ముఖ్యంగా స్నేహజ చేస్తున్న కృషి చాలా ఉంది. పాస్ పోర్టు సేవలను దేశ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రియతమ ప్రధాని మోదీగారి నాయకత్వంలో గత 11 ఏళ్లలో అనేక సంస్కరణలు చేపట్టారు. 2014 నాటికి దేశవ్యాప్తంగా 110 పాస్ పోర్ట్ సేవా కేంద్రాలుంటే నేడు ఆ సంఖ్య 550కి పైగా పెరిగాయి. ఈ నూతన భవనం ద్వారా అందించే పాస్ పోర్టు సేవలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున ప్రయోజనం పొందాలని కోరుకుంటున్నా. స్థానిక ఎంపీగా ప్రజల కోసం మరిన్ని సేవలందించేందు సిద్దంగా ఉన్నా. అందరం కలిసి కరీంనగర్ జిల్లాను అభివృద్ధి, అవకాశాలకు కేంద్రంగా మారుద్దాం.

# ప్రజా సమస్యల పరిష్కార...

**మొదటి పేజీ తరువాయి...**ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, విజయదశమి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15:** రాబోయే బతకమ్మ మరియు దసరా పండుగలను పురస్కరించుకొని నగరంలో జంక్షన్ లన్ని రంగురంగుల లైట్లతో అలంకరించాలని, మార్కెట్ గ్రౌండ్లో మరియు అంబేద్కర్ స్టేడియంలో గతంలో మాదిరిగా బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు చేయుటకు గాను లైటింగ్ వసతి మరియు సౌండ్ సిస్టం మరియు రామ్ లీలా నిర్వహించుటగాను వైభవంగా ఏర్పాట్లు చేయుటకు కరీంనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు గంగుల కమలాకర్ , ఇతర మాజీ కార్పొరేటర్లతో కలిసి ప్రఫోల్ దేశాయ్ కమిషనర్ ని కలిసి కోరినారు. వీరి వెంట గణేష్ ఉత్సవ సమితి రాంనగర్ ప్రతినిధులు తో కలిసినారు.. తదుపరి శాసనసభ్యులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే ఆనవాయితీ కొన్ని దశాబ్దాల నుండి జరుగుతున్నది. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాట్ల వద్ద సరైన లైటింగ్ సౌకర్యం బతుకమ్మ ఆడే స్థలాలలో రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించాలని, మరియు మానేరు రిజర్వాయర్లో బతుకమ్మ నిమజ్జనం చేసే సందర్భంలో సరియైన రక్షణ ఏర్పాట్లు చేయాలని కోరినారు.



## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**మొత్తం 185 దరఖాస్తుల రాక**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 15 :** ప్రజావాణి కు వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 61, డీఆర్డీఏ కు 44, హౌసింగ్ శాఖకు 25, ఉపాధి కల్పన కార్యాలయం, ఎస్డీసీ కార్యాలయానికి 8 చొప్పున, విద్యా శాఖ, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 6 చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారికి 5, ఎస్పీ, జిల్లా లైబ్రరీ సెక్రటరీ, జిల్లా వైద్యాధి కారికి మూడు చొప్పున, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఈడీఎంకు రెండు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఏడీ ఎస్ ఎల్ ఆర్, డీఐఈఓ, సీపీఓ, సెస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ ఆర్ అండ్ బీ, ఎస్ఆర్ఆర్ టెంపుల్ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పోరాటాలు, త్యాగాలతోనే భారతదేశంలో విలీనం

**చురకలు విలేఖరి చిగురుమామిడి సెప్టెంబర్ 15 :** కమ్యూనిస్టు పార్టీ నేతల ప్రాణ త్యాగాల మూలంగా,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల సాక్షిగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని,సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు.సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఐ చిగురుమామిడి మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ ఇందుర్తి, ఓగులాపూర్,గాగిరెడ్డిపల్లి చిగురుమామిడి,రేకొండ బొమ్మనపల్లి గ్రామాలలో జరిగింది. అమరులైన వారి స్మారక స్థూపాల వద్ద చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిసత్వానికి వ్యతిరేకంగా,ఆకలి మంటలు, ఆర్థనాదాలు, అణచివేతలకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం దాస్య శృంఖాలాల విముక్తి కోసం పుట్టిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది కమ్యూనిస్టులు పోరాటం చేశారని, హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల, దేశ్ ముఖ్లు, రజాకార్ల చేతిలో చితికిపోతున్న ప్రజల మాన,ప్రాణాలను కాపాడుకోవడం కోసం నిజాం పరిపాలన అంతం కోసం 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుద రైతాంగ పోరాటానికి బద్ధం ఎల్లారెడ్డి, రావినారాయణరెడ్డి, మక్దుం మొయుద్దీన్ లు పిలుపునిచ్చారన్నారు.



# మిసెస్ చికాగో యూనివర్స్‌గా ధర్మపురికి చెందిన సౌమ్య బొజ్జా

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**




సౌమ్య బొజ్జా 'మిసెస్ చికాగో యూనివర్స్ 2026' కిరీటాన్ని సొంతం చేసుకుని తెలుగు ప్రజలకు గర్వకారణ మయ్యారు.అమెరికా న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్స్ ప్యాలెస్ వేదికగా సెప్టెంబర్ 12, 2025న నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అందాల పోటీలో ఆమె విజయం సాధించడం విశేషం. చికాగోలో నివసిస్తున్నప్పటికీ ధర్మపురి మూలాలు కలిగిన సౌమ్య విజయం జగిత్యాల జిల్లాకు చెందిన ప్రజలను ఆనంద పరిచింది. అంతర్జాతీయ వేదికపై తెలుగువారి ప్రతిభను చాటిన ఆమె విజయ కథ ఒక ప్రేరణాస్పద గాథగా నిలిచింది.సౌమ్య బొజ్జా వ్యక్తిగత జీవితాన్ని పరిశీలిస్తే, ఆమె వాసు బొజ్జా సతీమణి.ధర్మపురి నివాసి,గాయత్రీ బ్యాంక్‌బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న మోహన్ ఒఝుల, శ్రీమతి సావిత్రి దంపతుల కుమార్తెగా,స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో ఆఫీసర్‌గా పని చేసి దివంగతులైన ధర్మపురి నివాసి బొజ్జా బాపురావు,రుక్మిణి దంపతుల చిన్న కోడలు ఆయన సౌమ్య చిన్ననాటి నుంచే చురుకుదనంతో,కళాత్మకతతో ప్రత్యేకతను సంతరించుకున్నారు. 1985 జనవరి 22న ముంబైలో జన్మించిన సౌమ్య,విద్యాభ్యాసాన్ని బెంగళూరు,నాగపూర్,ముంబై,దహను లో పూర్తి చేశారు.వివాహానంతరం అమెరికాకు వెళ్లిన ఆమె, యూనివర్సిటీ ఆఫ్ మిల్వాకీ నుండి ఫైన్ ఆర్ట్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ సాధించి తన ప్రతిభకు విద్యార్హతలను జోడించారు. ప్రస్తుతం ఆమె ఒక బహుళ జాతి సంస్థలో వెబ్ డిజైనర్‌గా పనిచేస్తూ,తన సృజనాత్మక నైపుణ్యాలను వృత్తి రంగంలో కూడా విజయవంతంగా ప్రదర్శిస్తున్నారు. అందాల పోటీల్లో సౌమ్య బొజ్జా ప్రవేశం ఒక్కసారిగా జరగలేదు.మే 4,2025న నిర్వహించిన 'మిసెస్ భారత్ ఇల్లినాయిస్ 2025' పోటీలో కిరీటాన్ని గెలుచుకోవడం ద్వారా ఆమె ఈ రంగం లో తన ప్రతిభను నిరూపించారు. ఆ విజయమే ఆమెకు ప్రేరణగా మారి, మరింత ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడానికి దోహద పడింది. ఈసారి అంతర్జాతీయ వేదికపై 'మిసెస్ చికాగో యూనివర్స్ 2026' కిరీటం సొంతం చేసుకోవడం ద్వారా తన ప్రతిభను మరోమారు ప్రపంచానికి పరిచయం చేశారు.సౌమ్య కేవలం అందాల పోటీల తోనే ఆగిపోలేదు.చిన్నప్పటి నుంచే డ్యాన్స్,కొరియోగ్రఫీ పట్ల మక్కువ కలిగిన ఆమె,ఆ అభిరుచిని ఫ్యాషన్ రంగంలో విస్తరించారు.చికాగోలో "వస్త్రం బై సౌమ్య" పేరుతో ఒక ప్రత్యేక ఫ్యాషన్ బొటిక్ స్థాపించి,తన సృజనాత్మకతను వ్యాపార రంగంలోనూ విస్తరించారు.ఆమె రూపొందించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలవడం వల్ల, ఫ్యాషన్ ప్రపంచంలోనూ ఆమె పేరు ప్రతిష్టలు పొందింది. అంతేకాక, 2025 న్యూయార్క్ ఫ్యాషన్ వీక్‌లో ఫ్యాషన్ డిజైనర్‌గా అడుగు పెట్టబోతున్నది మరొక గర్వకారణం. కుటుంబ బాధ్యతలు, వృత్తి కర్తవ్యాలు, కళాత్మక అభిరుచులతో పాటు సౌమ్య బొజ్జా సామాజిక సేవలోనూ ముందంజ లో నిలుస్తున్నారు.గృహ హింస బాధితులకు సహాయం అందించడం, వారికి మానసికంగా తోడుగా నిలవడం ద్వారా ఆమె సమాజానికి కూడా తన వంతు సేవ చేస్తున్నారు.ఈ లక్షణం ఆమెను కేవలం ఒక అందాల రాణిగానే కాకుండా,మానవతా విలువలను కాపాడే స్ఫూర్తిదాయక వ్యక్తిత్వంగా నిలబెడు తోంది.సౌమ్య బొజ్జా విజయ గాథ ప్రతి ఒక్కరికీ ప్రేరణనిచ్చే విధంగా ఉంది. ప్రతిభ, కృషి, పట్టుదల, అంకితభావం కలిస్తే ఏ రంగంలోనైనా విజయాన్ని అందుకోవచ్చని ఆమె నిరూపించారు. ధర్మపురి నుంచి అమెరికా వరకు వ్యాపించిన ఆమె ప్రయాణం,సాధించిన విజయాలు సమాజంలో మహిళల ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేవిగా నిలుస్తు న్నాయి.ఆమె సాధనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ,రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధిం చాలని కోరుకొందాం.

# పెట్రోల్ డబ్బాలతో గంగపుత్రుల నిరసన

**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 15 :** తమకు న్యాయం చేయాలంటూ జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం కోనరావుపేట కొండ్రికర్ల గ్రామానికి చెందిన గంగపుత్రులు సోమవారం పెట్రోల్ డబ్బాలతో ప్రజా వాణికి వచ్చారు. ఇది గమనించిన పోలీసు సిబ్బంది కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో వారిని అడ్డుకుని పెట్రోల్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో కార్యాలయ ఆవరణలోని గంగ పుత్ర సంఘం సభ్యులు బైఠాయించి



నిరసనకు దిగారు.తమ ఊరికి సంబంధించిన చెరువులపై ముది రాజులు ఆధిపత్యం చెలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై గత కొన్ని రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న తమకు న్యాయం జరగడం లేని,చెరువులపైననే ఆధారపడి జీవించే తమకు వాటిపై హక్కులను కల్పించడంతో పాటు సొసైటీ ద్వారా చేసిన సభ్యత్వాలకు గుర్తింపు ఇవ్వాలని కోరారు.గత కొన్నేళ్లుగా 44 ఎకరాలుగా గుర్తించ బడిన చెరువు విస్తీర్ణాన్ని 2023లో తమ సొసైటీకి సమాచారం ఇవ్వకుండానే రీ సర్వేచేసి 92 ఎకరాలు ఉన్నట్లు తప్పుగా చూపించినట్లు ఆరోపించారు.రాజకీయ ఒత్తిళ్లతో గంగపుత్రులకు కాకుండా ముదిరాజుల కు సభ్యత్వాలు ఇస్తున్నారని స్థానికంగా ఉండే అధికారులు పట్టించుకోక పోవడంతో జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడు వెల్లబోసుకోవడానికి వచ్చినట్లు గంగపుత్రులు తెలిపారు.

# కుల మతాలకు అతీతంగా
# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**-ఎంఐఎం పార్టీ కేవలం ముస్లింలకు మాత్రమే చెందిన పార్టీ కాదు ప్రజలందరికీ సమానమైన హక్కులు, సేవలందించడమే మా ధ్యేయం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్,15 :** హైదరాబాద్ దారుస్సలాంలో ఆదివారం జరిగిన ఎంఐఎం పార్టీ నాయకుల సమావేశం లో పార్టీ అధ్యక్షులు,ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంఐఎం నాయకులను సంప్రదించండి. ఎంఐఎం నాయకులు 24ఐ7 ప్రజా సేవలో ఉండాలి.కుల,మత భేదాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.ఎంఐఎం కేవలం ముస్లింల పార్టీ కాదు,అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే పార్టీ అని అన్నారు. అలాగే ఆయన కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.రఫీ చేస్తున్న ప్రజా సేవలను ప్రశంసిస్తూ రఫీ ప్రజా సేవలు భేష్. కోరుట్ల పట్టణం,మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన రాత్రి పగలు కృషి చేస్తున్నారు.ప్రజలు తమ సమస్యలను ఆయన ద్వారా పరిష్కరిం చుకోవచ్చు" అని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ మరిన్ని స్థానాల్లో విజయం సాధించాల ని, అందుకోసం ప్రతి నాయకుడు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సిన అవసరం ఉందని అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలు జారీ చేశారు.అదే విధంగా,రాష్ట్రంలోని ప్రతి పట్టణం,మండలం,గ్రామ స్థాయి ఎంఐఎం నాయకులకు పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, కోరుట్ల ఎంఐఎం పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.రఫీని ప్రజాసేవలకుగాను పూలదండతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తం గా అనేక జిల్లాల ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు. కోరుట్ల నుండి అబ్దుల్ వాజిద్ (కార్యదర్శి) మహమ్మద్ నిజాముద్దీన్, కె. సురేష్ (సహాయ కార్యదర్శులు) మహమ్మద్ ముజాహిద్ ఖాన్ (ఖజానాదారు)మహమ్మద్ సల్మాన్, మహమ్మద్ సమీర్ (ఎగ్జిక్యూటివ్ మెంబర్స్) ఇతరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల,సెప్టెంబర్ 15 :** నవదుర్గ పీఠ క్షేత్ర ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి జీవన్ రెడ్డికి పీఠ క్షేత్రం సభ్యులు సోమవారం అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నవదుర్గ సేవా సమితి సభ్యులు నవదుర్గ పీఠ క్షేత్రం దుర్గ శరన్నవరాత్రోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేయగా, ఈ వేడుకల్లో తాను పాల్గొననున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఉన్నారు.

# వ్యక్తి దారుణ హత్య

**-హత్య చేసి కాలువలో పడేసిన దుండగులు**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, సెప్టెంబర్ 15 :** జగిత్యాల రూరల్ మండలం పొలాస-గుల్లపేట బైపాస్ రోడ్డు సమీపంలో ఓ వ్యక్తి ఆదివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. వ్యక్తిని ఆదివారం అర్ధరాత్రి హత్య చేసిన గుర్తు తెలియని దుండగులు మృతదేహాన్ని పక్కనే ఉన్న కాలువలో పడేసి వెళ్లారు. కాగా మృతుడిని జగిత్యాల పట్టణంలోని సుతారిపేటకు చెందిన ఎండి. నయీముద్దీన్ (43)గా గుర్తించారు. వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ కాగా ఆదివారం రాత్రి 12 గంటలకు జగిత్యాల పాత బస్టాండ్ నుంచి ఇద్దరు ప్రయాణికులను తన ఆటోలో ఎక్కించుకొని తన పాన్ షాప్ ముందు నుంచి ధర్మపురి వైపు వెళ్లడం చూసినట్లు మృతుడి సోదరుడు ఇసాక్ తెలిపాడు. ఇదిలా ఉండగా స్థానికుల ద్వారా అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



**చురకలు విలేకరి,జగిత్యాల,సెప్టెంబర్ 15 :** జగిత్యాల శ్రీ వన దుర్గ సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ వనదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో వంజరి సంఘం గంజ్ రోడ్డులో నిర్వహించే తృతీయ శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంజరి సంఘ నాయకులు, శ్రీ వనదుర్గ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాలలో పూజలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, యామపుర్, ఫకీర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని శివలయలలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుండే భక్తులు గోదావరి పుణ్య స్నానాలను అచరించి.సమిపం లోని శివలయాలలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.పలు అలయాలలో అన్నప్రసాద కార్యక్రమాలు జరిగాయి.ఈకార్యక్రమంలో అయా గ్రామల అర్చకులు, అలయకమిటీ సభ్యులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి

**-జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (15) :** నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి మంజూరు చేస్తున్న నిదులతో కోరుట్ల నియెజికవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రచకోండ యాదగిరి బాబు అన్నారు. సోమవారం ఇబ్రహింపట్నం మండలం లోని గోధుర్ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అలయ అభివృద్ధి కోసం మంజూరు అయిన రుపాయలు 2 లక్షల ప్రొసీడింగ్ పత్రని దేవాలయం కమిటీ సభ్యలకు బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి సమక్షంలో అందచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిజామాబాదు ఎంపీ అర్వింద్ ధర్మపురి నిదుల నుండి జిల్లా మొత్తం లో చాలా గ్రామలకు నిధులు మంజూరు అవుతున్నయన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి వాడేపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు తిగెల శ్రీధర్ రెడ్డి, బండి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్, మండల కోశాధికారి శేఖర్, బీజేవైఎం అధ్యక్షులు నవీన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రాజేందర్,రాజేష్, శ్రీనివాస్, మూర్తి, నాయకులు రాజేశని భూమా రెడ్డి,ప్రవీణ్, గణేష్,నారాయణ, మల్లేష్, చిన్న గంగారాం,దయానంద్, ప్రభాకర్, ఆలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన చారిత్రిక సాక్ష్యం... ఇసుకస్థంభ మంటపం

**-ఉట్ల పండువకు ముస్తాబైన పవిత్ర స్థలం**



**చురకలు విలేకరి ధర్మపురి, సెప్టెంబర్ (15) :** వరదాయిగా, భక్తి ముక్తి ప్రాదాయినిగా వినుతి కెక్కిన ధర్మపురి క్షేత్రంలో ఉట్ల పండగకై దేవస్థానం విశేష ఏర్పాట్లను చేస్తున్నది. శ్రీకృష్ణాష్టమి మరుదినాన ప్రాచీన వారసత్వ సదాచార ఆచరణ నేపథ్యం లో, క్షేత్రస్థ పౌరాణిక,చారిత్రిక ప్రాధాన్య తను సంతరించుకున్న ఇసుక స్థంభ మంటపంలో ఆదివారం జరుపనున్న ఈ ప్రత్యేక ఉత్సవానికై ఏసీఈఓ శ్రీనివాస్ నేతృత్వంలో,జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల పర్యవేక్షణలో, అర్చ కులు,వేద పండితులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు గావిస్తున్నారు.ఉత్సవాన్ని నిర్వహించే సత్యవతీ దేవాలయ అనుబంధమైన మంటపం,దేవాలయ ప్రాచీన విజయ స్తంభం, పశ్చిమ చాళు క్యుల నాటివి. కనుక ఈ ఆలయము 11వ శతాబ్దికి ముందు నిర్మితమైనదిగా భావించ బడుతున్నందున,దీనికి అనుబంధమైన మంటపము ఆకాలము నా టీదేనని భావన.ఇది శిథిలమై పునర్నిర్మాణం 16వ శతాబ్దంలో చేయ బడినట్లు స్పష్టమగు చున్నది.ఈ మంటపము దేవాలయాల ప్రాంగణము లోని ప్రవేశ భాగమున ఉండుటచే, చారిత్రిక ప్రాధాన్యతో బాటు ప్రధానాల యాల ఉత్సవ విధులలో ప్రధాన స్థలం గా ఉన్నది.శతాబ్దాలుగా ఉట్ల పండుగను ఈ ప్రదేశంలోనే నిర్వహించడం అన వాయితీగా వస్తున్నది.దేవస్థానం నుండి బయలు దేరిన స్వాముల ఉత్సవ మూర్తుల ఊరేగింపు సేవలు బ్రహ్మ పుష్కరిణిని దాటి ఈ మంటపానికి రావడం క్షేత్ర సనాతన ఆచారం.మంట పంలో స్వాముల ఉత్సవ మూర్తులను వేంచేపు చేసి,విశ్రమింపజేసి, స్వాముల కెదురుగా వేద సదస్సు నిర్వహించడం క్షేత్ర సాంప్రదాయం.క్షేత్రంలని ఇతర నరసింహా లయాలు పునర్నిర్మాణాలు జరుగుటకు ముందు,సత్యవతీ దేవాల యస్థ నరసింహ స్వామికే కైంకర్యా దులను జరుపుటచే ఈ మంటప ప్రాముఖ్యత ఇనుమడించింది. సత్యవతీ దేవాలయం ముందు భాగాన, ఆలయం ఎత్తుకు 6 అడుగుల దిగువగా, రోడుకు 2 అడుగుల ఎత్తుగా ఉన్న మంటపం లోని అడుగున పరిచిన రాయి ఉలి ఒరిపిళ్ళకు, ఉరి నైశిత్యానికి నూరిన గుంటలతో ఉన్నందున ఆలయ శిల్పులు ఈ మంటపమును విశ్రాంతి కేంద్రము గా చేసుకుని నిర్మాణాదులను గావిం చారని తెలుస్తున్నదని,అంతేగాక రెండవ దశలోని ఆలయము నకు ఇది పూర్వ పుదని, అంటే 400 సంవత్సరాలకు పూర్వముదని భావించ వీలగునని స్థానికులు, చారిత్రక పరిశోధకులు డాక్టర్ ఎస్. నర్సయ్య పరిశోధనల వల్ల తెలుస్తున్నది. ఈ మంట పము నందు తొమ్మిది స్థంభము లున్నాయి. వీటితో కప్పు పై భాగం మొత్తం మంటనికిగాక, కొంత భాగము నకే ఆచ్ఛాదింప బడు చున్నది.9 స్థంభములలో 4 స్థంభాలు అపు రూపమైన శిల్పకళతో అలరారడం వలన, ఇవి ప్రాచీనాలయ మంటప సంభాలుగా భావించ వచ్చు. ఆలయం శిథిలమైన పిదప వీటిని తీసికొని పునర్నిర్మా ణంలో మంటపాన్ని కట్టారని చెప్పవచ్చు.ఇది అనంతర నిర్మాణమను టకు సాక్ష్యం. మిగిలిన స్థంభాలు శిల్పము లేని, మందము తక్కువగల నాసిరకం ఎర్ర రాయితో ఉండడం. ప్రాచీన స్థంభ చతుష్టయము పశ్చిమ చాళుక్య లేదా కాకతీయ శిల్ప రీతిని కలిగి,సత్యవతీదేవి ఆలయ ప్రాచీనత్వా న్ని స్థిర పరుచు చున్నాయి. ఇంతటి విశిష్ఠత కలిగిన ఇసుకస్థంభ మంటపాన శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని వైష్ణవ సాంప్రదాయ రీతిలో మంగళ వారం సాయంత్రం క్షేత్రంలో ఉట్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించేదుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. క్షేత్రంలోని పౌరాణిక, చారిత్రిక ప్రాధాన్యత సంతరించుకున్న ఇసుక స్థంభం వద్ద, దేవస్థానం ఆధ్వర్యంలో పాలు పెరుగు, పండ్లు, కాయలు,మొక్కజొన్న కంకులను ఉట్లలో ఉంచి, ఉట్లను ప్రాచీన ఆచారం ప్రకారం కొట్టి పండగ జరిపేం దుకు దేవసా పక్షాన వలసిన ఏర్పాట్లను చేస్తున్నారు.

## రాష్ట్ర సంక్షేమ పథకాల ఆన్లైన్‌కు

# సిఎస్‌సి సెంటర్లకు అనుమతినివ్వాలి




**చురకలు విలేకరి జగిత్యాల సెప్టెంబర్ (15) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను, పౌర సేవలను, రెవెన్యూ సర్వీసులు, ఆర్ టి ఏ సర్వీసులు, లేబర్ కార్డు సర్వీసులు ఆన్లైన్ అప్లికేషన్ సేవలకు సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్లకు అవకాశం కల్పించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. గ్రామ స్థాయిలో ప్రజలకు, పౌర సేవలను మరింత చేరువ అయ్యే అవకాశం ఉన్నందున సి ఎస్ సి ద్వారా ఆన్ లైన్ చేసే అనుమతిని ఇవ్వాలని తెలంగాణ సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ సభ్యులు కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 565 కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్నామని వెల్లడించారు.గత 12 సంవత్సరాలుగా గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ సేవలను డిజిటల్ లిటరసీ మిషన్ కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్, పిఎంకెవి, వంటి అనేక కార్యక్రమాలను పట్టణ గ్రామీణ స్థాయి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ అప్లికేషన్లను చేస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న సెంటర్ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు అప్లికేషన్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పథకాలకు సంబంధించి కూడా ఆన్లైన్ చేసే అవకాశాన్ని కల్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పల్లికొండ అనిల్, చిలుక మనోహర్, రఘుపతి రెడ్డి, మల్లేశ్, నిజనపురం శేఖర్, గణేశ్, సాగర్, రాజేశ్, తిరుపతి, చంద్ర మౌళి, సురేశ్, నవీన్, సతీశ్ పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**చురకలు విలేకరి జగిత్యాల సెప్టెంబర్ (15) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ బ్రహ్మోత్సవాల వేడుకలు పురస్కరించుకొని పట్టణంలో గల విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు మూడు రోజుల పాటు జరిగే వేడుకలలో వివిధ రకాలుగా స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తామని అనంతరం సెప్టెంబర్ 17 రోజున విశ్వకర్మ ఆవిర్భావ రోజున ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల లో ఊరేగించి నిమజ్జనకార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు,టీ.వీ సత్యం, పట్టణ అధ్యక్షులు సంకోజు వెంకటరమణ, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు మూగల మారుతి, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సంతోష్,పట్టణ అధ్యక్షులు గుగ్గిల్ల సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నాంపల్లి రామస్వామి,కుంబోజునారాయణ గాజోజు నిరంజన చారి, కొత్త పెల్లి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో శాస్త్రీయ నృత్య పోటీలలో మెట్‌పల్లి చిన్నారి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,సెప్టెంబర్ 15 :** టిటిడి దేవస్థానం బోర్డు సభ్యులు రాయుడు చేతుల మీదుగా ప్రశంసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి లో రాష్ట్ర స్థాయి శాస్త్రీయ నృత్య పోటీలలో మెట్ పల్లి పట్టణానికి కళనగర్ కు చెందిన అంకతి లింగారెడ్డి - వదిన సుమ ల పుత్రిక అంకతి విశ్వంభర నృత్య ప్రదర్శన చేసి పోటీలో స్పెషల్ జువెలరీ అవార్డు తోపాటు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు రాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకున్నారు.ప్రతిభ కనపరిచిన చిన్నారి విశ్వంబరను పలువురు అభినందించారు.

## మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

**-ఇబ్రహింపట్నం ఎంపీడీఓ మహమ్మద్ సలిం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (15) :** మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చెప్పట్టాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపీడీఓ మహమ్మద్ సలిం అన్నారు. సోమవారం మండలం అమ్మక్కపేట గ్రామంలో నర్సరీ , ఏవెన్యూ ప్లాంటేషన్ లను ఎంపిడిఓ పరిశీలించారు. మెక్కలు నాటే క్రమంలో మొక్కలకు మద్య పిచ్చి మొక్కలు ఉంటే తొలగించాలని మెక్కలు నాటి సంరక్షణ చర్యలు తిసుకోవలని తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావుపేట కు చెందిన గంద్ర రంగారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సోమవారం పరామ ర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మృతుని చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గంద్ర శ్రీకాంత్ రావు, రగునాథ్ రెడ్డి, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 15 :** సైబర్ మోసగాళ్లు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, గోదావరిఖని, పరుశరామ్ నగర్‌లోన జి విటిసిజి ఎంబి1లోని ట్రైనింగ్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం



ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళల కు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్, మేనేజర్ ఎన్. డెనీల్, డివైజియం కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా రంగంలో విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 15 :** శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ సాహితి సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం 2025 విశ్వకర్మ జాతీయ పురస్కారాల సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్టమైన కృషి చేసినందుకు.. తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 14న సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్లో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామానికి చెందిన దార మొండయ్య (మధు) సామాజిక మరియు పత్రిక రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు అభినందిస్తూ బతుకమ్మ తల్లి గ్రంథకర్త, సహస్ర మహోత్సవ సామ్రాట్, ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత,విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ చేతుల మీదుగా విశ్వ విభూషన్ జాతీయ పురస్కారం అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీర ధర్మేంద్రస్వామి విచ్చేశారు.అన్ని రంగాలకు చెందిన వారు 200 పైగా



పురస్కారాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడెం లింగమూర్తి,డాక్టర్ అప్పినపెల్లి భాస్కరాచార్యులు, డాక్టర్ వలబోజు మోహన్ రావు,అద్దంకి కృష్ణమాచార్యులు, హాస్య నటులు ఆర్ఎస్ నంద,సమాజ సేవకురాలు డా.ప్రశాంతి పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజలు సొంతగా సమస్యలు, పరిష్కారానికి దోహదపడతాయి



**-మల్లారెడ్డి విశ్వవిధ్యాలయం, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ 'సైనసెస్ నుండి 'రావెవ్' ప్రొగ్రామ్**

**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 15 :** వీణవంక మండల కేంద్రంలో మల్లారెడ్డి విశ్వవిధ్యాలయం, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ 'సైనసెస్ నుండి 'రావెవ్' ప్రొగ్రామ్ కోసం జమ్మికుంట కేవికే వరిధి లో వీణవంక మండలంలో సోమవారం పిఆర్ఎ" చేశారు. గ్రామీణ అంచనా – పి ఆర్ఐ అంటే గ్రామీణ ప్రజలు తమ జీవితాలు, నమస్యలు, అవకాశాల గురించి స్వయంగా విశ్లేషించుకోవడానికి ఉపయోగించే పద్ధతుల సముదాయం అని అన్నారు.వచ్చే నిపుణులు, అధికారులు ప్రజలకు పరిష్కారాలు చెప్పడం కాకుండా, ప్రజలే తమ సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు కనుగొనడంలో చురుకుగా పాల్గొనేలా.. ప్రోత్సహిస్తుందనీ తెలిపారు.ఈ పద్ధతి యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే, స్థానిక ప్రజల జ్ఞానంఅనుభవాన్ని గౌరవించడం,వారిని నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో భాగం చేయడం, దీనివల్ల అభివృద్ధి కార్యక్రమాలు ఆ ప్రాంతానికి, అక్కడి ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉంటాయినీ తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజలు వరి సాగు ఎక్కువగా చేస్తారు. మ్యాప్ గీసి వీణవంక పరిసర ప్రాంతాలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాల విద్యార్థులు ప్రీతి,శోభా, నికిత, ప్రసీద, ప్రియాంక, నందిత, ప్రణతి, లావణ్య,మనీషా, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర



**-రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 15 :** ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర ఆగలేదని, దీంతో మాలలకు అన్యాయం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు మద్దెల నర్సయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాలకుల గెలుపు కోసం పాటు పడితే ఏప్రిల్ 18న ముఖ్యమంత్రి జీఓ ఇచ్చి అన్యాయం చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీకి మాలలు వ్యతిరేకం కాదని, సామాజిక న్యాయం జరగటం లేదని విమర్శించారు. రోస్టర్ విధానం వల్ల శాతవాహన యూనివర్సిటీలో 33 గెస్ట్ లెక్చరర్ పోస్టులు భర్తీలో ఒక్కరికి కూడా పోస్ట్ రాలేదని గుర్తు చేశారు. రోస్టర్ విధానంతో పిల్లల భవిష్యత్తు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల 22 స్థానంలో మాలలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం రోస్టర్ విధానంపై చర్చించి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. మన హక్కుల కోసం ప్రజలకు వివరించి పోరాటంలో భాగస్వాములు చేయాలని నాయకులకు పిలుపు నిచ్చారు.ఎస్సీ, ఎస్టీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. నవంబర్ 26 ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,ఉపాధ్యక్షులు ఆశాది పురుషోత్తం,నాయకులు ఎలుక దేవయ్య, జైభీమ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కట్టెకోల మధు, నాయకులు మాదాసి చందు, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ సింగరేణి కార్మికులకు 15 వేలకు పెన్షన్ పెంచాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 15 :** రిటైర్డ్ సింగరేణి కార్మికులకు 15 వేల రూపాయల పెన్షన్ పెంచాలని రిటైర్డ్ సింగరేణి కార్మికుల అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య డిమాండ్ చేశారు. సోమవారం సెంటినరీ కాలనీలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నుండి నల్లబ్యాడ్జీలు ధరించి తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఆర్ఎంఎస్ ద్వారా వైద్యం చేయించుకునే మాజీ కార్మికులకు హాస్పిటల్లో జరిగే అవకాతవగలను అరికట్టాలని అన్నారు. మాజీ సింగరేణి కార్మికులకు గ్రాంట్ 2017 జనవరి 1 నుండి అమలు చేయాలని అన్నారు. వైద్య సదుపాయం కొరకు 25 లక్షల పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌతం శంకరయ్య,వేగోలపు మల్లయ్య, చలుకల. జవహర్, పట్నం సత్యనారాయణ,తోట మొండయ్య,పాముల శేషు,వంగ రాజసమ్మయ్య,పుప్పాల గట్టయ్య, మాస లక్ష్మయ్య,చిట్టవేన రాజేశం,పగడాల జగదీశ్, కె. శ్రీనివాస్ రెడ్డి,కొండ సమ్మయ్య, ఐలయ్య,తీగల భూమయ్య, చందుపట్ల ప్రతాప్ రెడ్డి,రాంచందర్ రావు,కందుల చంద్రయ్యా, పెదం వెంకటేశం,అంకతి నాగన్న, సిహెచ్. శ్రీనివాస్, ఆడెపు రాజయ్య,అధిక సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 15 :** వీణవంక మండల పరిధిలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన నల్లల దేవేందర్ రెడ్డి 24, 000 రూ..కర్ర భగవాన్ రెడ్డి 58,500 రూ..పెంచాల అన్నపూర్ణ 44, 500 రూ కు సిఎంఆర్ చెక్కులను ఎమ్మెల్సీ, పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ బల్మూరి వెంకట్ చొరవతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల లబ్ధిదారులకు అందజేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతలకు పురస్కారం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 15 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకి, సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లందుల విజయ్ కుమార్ సబ్ అధ్యక్షత వహించి సన్మాన గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులకు విలువలతో కూడిన నైతిక విద్యను అందించాలని, వారి హృదయంలో స్థానం పొందాలని... మన విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళినప్పుడే, అదే మనకు నిజమైన గుర్తింపు అని అన్నారు... కేవలం బోధనలోనే కాకుండా అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని, ఉత్తమ ఉపాధ్యాయులను మండల స్థాయిలో వివాదరహితంగా సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి ప్రధానోపాధ్యాయురాలు జి సుజాత,. జిల్లా, మండల స్థాయి వివిధ యూనియన్ నాయకులు... గసిగంటి రమేష్, కె సదానందం, మల్లేశ్వరరావు, సతీష్, శంషుద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా...భరత్ కుమార్, నాగరాజు, శ్రవణ్ కుమార్, మల్లేశ్వరరావు, ఇస్మాయిల్, రాజనర్సు, కవిత, ప్రేమలత సమ్మయ్య,సత్యనారాయణ,మల్లికార్జున్, శ్రీనివాసరెడ్డి,కలేదా తస్నీమ్ నవత, సంతోష్ కుమార్, సారమ్మ..సన్మానాన్ని స్వీకరించారు.

# అంబేద్కర్ పూలే ఆశయ సాధనలో ముందు ఉండాలి

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 15 :** అంబేద్కర్ పూలే ఆశయ సాధనలో ప్రతి యువత, బహుజనులు ముందుండాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం కమాన్‌పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామం లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఏఐవైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇలుగురాళ్ల కిష్టయ్య సంయుక్తంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుణ్యఫలంగా అన్ని వర్గాల వారికి రాజ్యాంగ హక్కులు లభించాయని అలాంటి మహనీయుడి విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయ మని అన్నారు. భారతదేశానికి ఎంత గొప్ప రాజ్యాంగాన్ని అందించినప్పటికీ కూడా దేశంలో ఎన్నో అవమానాలు బాబాసాహెబ్ అంబేద్కర్ చవిచూడాల్సి వస్తుందని అన్నారు. తరతరాలుగా వివక్షకు గురవుతూ అంటరాని వారిగా మనిషిని మనిషిగా గుర్తించలేనటువంటి పరిస్థితుల్లో ఈ సంఘంలో సమాన మైనటువంటి గౌరవం దక్కాలని మొట్ట మొదటిసారిగా ఆలోచించిన నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన రాజ్యాంగంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు నేడు పదవులను అలంకరించుచున్నారని అన్నారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ జాతి నిర్మాణంలో సామాజిక చైతన్యంలో విప్లవాత్మకమైన రచనల్లో ఇలా ఎన్నో సామాజిక సమాజ పరంగా మేలు చేసే కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడని అన్నారు. మంథని నియోజకవర్గంలో వీలైనన్ని ఎక్కువ అంబేద్కర్ విగ్రహాల ను నెలకొల్పి తీర్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్పేట గ్రామ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, టిఆర్ఎస్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 15 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధి తుల సమస్యలను చట్టపరంగా త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు,ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారు నికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుం దన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదు లు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటి కప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలం దించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 15 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగుల,అన్ని వర్గాల పింఛను దారుల పింఛన్లను రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పింఛను దారుల పింఛన్లను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డి పేట మండల తహసీల్దార్ కార్యాల యాన్ని వికలాంగుల హక్కుల పోరాట సమితి,చేయూత పెన్షన్‌దారుల హక్కుల పోరాట సమితి,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకుల ఆధ్వర్యంలో పలువురు పింఛన్ దారులుఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిం చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేని ఫెస్టోలో వికలాంగుల పింఛను 4 వేల నుండి 6వేలు చేస్తామని,అన్ని వర్గాల వారి పింఛన్లు 2 వేల నుండి 4 వేలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా అట్టి పింఛన్లు పెంచలేదని ఆరోపించారు .ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన పింఛన్లను వెంటనే పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో పింఛన్లు పెంచి ఇస్తామన్న హామీని నెరవేర్చి పింఛను దారులకు పింఛన్లను పెంచి అందిస్తు న్నారని వారు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా వికలాంగులకు 6 వేలు,అన్ని రకాల పింఛన్లు 4 వేలు, పూర్తిగా నరాల క్షీణతతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలను పింఛన్లు వెంటనే పెంచి అందచేయాలని కోరు తూ తహసీల్దార్‌కు వినతిపత్రం అంద చేశారు. ఎంఎస్‌పి అధ్యక్షులుకానాపురం లక్ష్మణ్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు సామెల్ పలువురు వికలాం గులు,పింఛన్ దారులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, సెప్టెంబర్ 15 :** హుజురాబాద్ మం డలం చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి చూపు సంబంధ సమస్యలతో బాధపడుతున్న సుమారు 250 మంది ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయిం చుకున్నారు. ఈ శిబిరానికి హైదరాబాద్ లోని శంకర ఐ హాస్పిటల్ వైద్య నిపుణులు సహకారం అందించారు. ఈ సందర్భంగా, జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మానవ శరీరంలో కళ్లు అత్యంత విలువైన భాగాలని, వాటి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చూపు మందగిస్తే ఇతరులపై ఆధార పడాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కంటి సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో కంటి శుక్లాలు ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్‌కు తరలిస్తామని ఆమె తెలిపారు. పేద,మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గతం లో తమ ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు సంతో షంగా ఉన్నారని,కంటి సమస్యలు ఉన్నవారికి వైద్యులు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రోగులు జయన్న ఫౌండేషన్ మరియు శంకర ఐ హాస్పిటల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిం చింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి సరితా జయపాల్ రెడ్డి తెలిపారు.

## ప్రజావాణిలో పురుగుల మందు తాగిన వృద్ధుడు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 15 :** తనను కన్న కొడుకు కోడలు పోషించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజా వాణి లో ఫిర్యాదు చేస్తూ రుద్రంగి మండల కేంద్రానికి చెందిన అజ్మీరా విఠల్ సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో గడ్డి మందు తాగి ఆత్మ హత్య యత్నం చేశాడు. తమకున్న వ్యవసాయ భూమిని కొడుకు కోడలు సాగు చేసుకుంటున్నారని తమను పోషించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆత్మహత్యా యత్నం చేసిన గిరిజన వృద్ధుడి భార్య కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. గడ్డి మందు త్రాగిన వృద్ధుడు అజ్మీరా విఠల్ ను కలెక్టర్ వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

## నంది కిషన్‌ను పరమర్శించిన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 15 :** ఎల్లారెడ్డిపేట మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్ ను జిల్లా మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు ఆదివారం పరమర్శించారు. నంది కిషన్ అనారోగ్య పరిస్థితుల కారణంగా ఇటీవల హైదరాబాద్ లో ఆపరేషన్ చేసుకొని తన స్వగ్రామమైన ఎల్లారెడ్డిపేట రాగా ఈ విషయం తెలుసుకున్న జిల్లా మున్నూరు కాపు సంఘం సీనియర్ ప్రతినిధి కూరగాయల కొమురయ్య,జిల్లా ఉపాధ్యక్షులు నామాల పోశెట్టి,ప్రధాన కార్యదర్శి పోంశెట్టి శంకర్ పట్టణ అధ్యక్షులు ఇప్పపూల ఆజయ్, జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి,గంభీరావుపేట మండల సంఘం అధ్యక్షులు మేకార్తి బిక్షపతి,కిరణ్ బాబులు పరామర్శించారు.

## పాత్రికేయుడు సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 15 :** హుజురాబాద్ కేంద్రంగా గత 40 ఏళ్లుగా పాత్రికేయునిగా పనిచేస్తున్న కోరెం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక పాత్రికేయులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఆయనను పాత్రికేయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. సుధాకర్ రెడ్డి స్థానిక పాత్రికేయుల సమన్వయానికి ఎంతగానో కృషి చేస్తున్నారని, అలాగే జర్నలిస్టుల సమస్యల విషయంలో అండగా ఉంటున్నారని ప్రశంసించారు. ఆయనకు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఫోన్ ద్వారా, మెసేజ్ ల ద్వారా, ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి సుధాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన జన్మదిన వేడుకలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయితరాములు, టీయూడబ్ల్యుజే ప్రతినిధి గడ్డం ధర్మారెడ్డి, కేసిరెడ్డి నరసింహారెడ్డి, స్వామి, నంబి భరణి, టివి 9 శ్రీధర్, ముషికే శ్రీనివాస్, పబ్బ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నంలో ప్రజావాణి కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో సోమవారం తహసీల్ కార్యలయం లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పలుశాఖల కు చెందిన అదికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మంగ్యానాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మౌనం వీడి చేయూత పెన్షన్లు పెంచాలి

**చురకలు విలేకరి, జగిత్యాల/ ధర్మపురి, సెప్టెంబర్ 15 :** ఆసరా పెన్షన్ల పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మౌనం విడి పెన్షన్ వెంటనే పెంచాలని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయం ముట్టడిలో భాగంగా జగిత్యాల, ధర్మపురి తహసీల్దార్ కార్యాలయాలను ఆసరా పెన్షనారులతో కలిసి ముట్టడి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో




లో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6వేలు చేయుత పెన్షన్ దారులకు 4వేలు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయడం మరిచారన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని కోరారు. పెన్షన్లు పెంచకపోతే రానున్న స్థానిక ఎలక్షన్లో పెన్షన్ దారులు అందర్నీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీని ఓడ కొడతామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పెన్షన్ దారులతో కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం, ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్,వీహెచ్పీఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, దివ్యాంగులు రాజేష్, మణికంఠ,ధర్మపురి మండల టౌన్ అధ్యక్షుడు పులి ప్రేమిత్,దళిత సంఘాల నాయకులు సారిపెల్లి రాజ మల్లయ్య,రాయిళ్ళ రవికుమార్, ఉపరపు రాయనర్సు,విహెచ్పిఎస్ సభ్యులు ముత్తునూరి మహేష్, అవునూరి గంగారాం,జక్కుల మల్లయ్య, పిసికి వెంకమ్మ, విజయలక్ష్మి, జరిగేల మహేష్, బొల్లరపు సుహేష్, దుర్గం రాజ్ కుమార్ పెన్షన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 15 :** పశు సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి గ్రామం లో రూ. 10లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల నిర్మాణానికి ఎమ్మెల్యే



భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక పశుసంపద కల్గిన దేశాల్లో భారతదేశం ఒకటని,పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లోనే నాణ్యమైన పశువైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గ్రామాల్లో పశు వైద్యశాలలను నిర్మిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పని చేస్తూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ ఏడి డా.నరేష్, డిప్యూటి డైరెక్టర్ వేణు గోపాలచారి, డా. హిమజ,నాయకులు సదాశివరావు, దామోదర్‌రావు,బాలముకుందళ్, నారాయణ రెడ్డి, చెరుకు జాన్, ఎంపినో రవిబాబు, ఎంఈవో గంగాధర్, ఏఈ రాజమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

**జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే డా.సంజయ్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 15 :** మిగిలిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



సోమవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం అయ్యే విధంగా చొరవ చూపాలన్నారు.అనంతరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించారు.

## గుండారం జూనియర్ కాలేజీలో హిందీ భాషా దినోత్సవం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 15 :** కమాన్ పూర్ మండలం గుండారం జూనియర్ కళాశాలలో సోమవారం హిందీ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో



భాగంగా ప్రిన్సిపల్ కె. సుధాకర్ మాట్లాడుతూ హిందీ మన జాతీయ భాష. దేశంలోని అన్ని భాషల మధ్య హిందీకి ప్రత్యేక స్థానం ఉంది.విద్యార్థులు హిందీని నేర్చుకొని జాతీయ ఐక్యతకు తోడ్పడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిందీ కవితలు, పాటలు, ఉపన్యాసం ,నినాదాలతో పాల్గొన్నారు .హిందీ భాష ప్రాధాన్యతను వివరించే ప్రసంగాలు కూడా చేశారు హిందీ అధ్యాపకురాలు పీ .శశికళ తో పాటు ఇతర అధ్యాపకులు తిక్క రమేష్, జాలిగాం రమేష్, రూప, వంశీ, బాబురావు హేమ చందర్ కృష్ణ మోహన్ రావు మరియు సిబ్బందితోపాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హుజూరాబాద్ డిపోలో.. "యాత్రాదానం" పథకం

**-ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ వెల్లడి**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, సెప్టెంబర్ 15 :** హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో యాత్రా దానం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు డిపోమేనేజర్ రవీంద్రనాథ్ వెల్లడించారు. సోమవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు.ఈ పథకం ద్వారా తాము కోరుకున్న చోటికి మిత్రులు, బంధువులు, కమ్యూనిటీతో కలిసి బృందాలుగా వెళ్లవచ్చని తెలిపారు. వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, కార్యకర్తలు, బీద విద్యార్థులు, ప్రజల కోసం డబ్బులు చెల్లించి యాత్రలకు, విహార స్థలాలకు, ఇతర అవసరాలకు బస్సులను రిజర్వ్ చేసుకోవచ్చని అయన తెలిపారు. బృందాలుగా వెళ్లే వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందనే ఉద్దేశ్యం తో కొత్తగా పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు. ఈ సర్వీసుల ధరలు కూడా తక్కువగా ఉంటాయని, 200 కిలో మీటర్ల లోపు ఎక్స్ప్రెస్ బస్సులకు రూ. 26,707, సూపర్ లగ్జరీ బస్సులకు రూ. 29,752, డీలక్స్ బస్సులకు రూ. 32,587, రాజధాని బస్సులకు రూ.43,507 గా ధర నిర్ణయించామన్నారు. ఆర్టీసీ ప్రయాణం ఎంతో సురక్షితమని,సుశిక్షితులైన డ్రైవర్లు, సిబ్బంది ఉంటారని, క్రమ శిక్షణ పాటిస్తారని, ఆర్టీసీ సేవలను ఉపయోగించుకోవాలని, అలాగే, ఆర్టీసీకి ఆర్థిక స్వావలంబన అందించాలని డిపోమేనేజర్ రవీంద్రనాథ్ కోరారు. ఈ సమావేశంలో ఎస్ టి ఐ సారయ్య, కంట్రోలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్,సెప్టెంబర్ 15 :** హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్, ఇల్లంతకుంట మండలాల్లోని పలు గ్రామాలలో వివిధ కారణాలవల్ల మృతి చెందిన కుటుంబాలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం పరామర్శించారు. రాచపల్లి కి చెందిన ఆరెల్లి రమేష్ తల్లి మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు.బూజునూర్‌లోని స్వామి, చేరాలు కుటుంబంతో పాటు విష్ణు, సరిగమల రమేష్ కుటుంబాలను మరిపెల్లి గూడంలో బండారి రాజు తండ్రి రాజయ్య కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కౌశిక్ హామీ ఇచ్చారు. అయన వెంట కెడిసిసి బ్యాంకు వైస్ చెర్మన్ పింగిళి రమేష్, మాజీ మార్కెట్ చెర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, మాజీ ఎంపిపి సరిగోముళ్ళ వెంకటేష్, చొక్కా రంజిత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి సెప్టెంబర్ 15 :** కోరుట్ల పట్టణంలోని ఇస్తా హెటల్ లో నిర్వహించిన ఇంజనీర్స్ డే ని ఇంజనీర్లు అందరూ ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఇంజనీరింగ్ డే గురించి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న భారతదేశం జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఇది ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తారనీ అన్నారు.ఇంజనీరింగ్ డే విశేషాలు ఇంజినీర్లు దేశాభివృద్ధికి వెన్నెముకల్లా ఉండి,మౌలిక సదుపాయాలు, భవనాలు, డ్యామ్లు, బ్రిడ్జీలు, కంప్యూటర్లు,ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు ఆద్యులు అవుతున్నారనీ అన్నారు.దేశంలోని విద్యాసంస్థలు, కళాశాలలు, ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భార్గవి శర్మ, మహ్మద్ ఇర్ఫాన్ (అధ్యక్షుడు),మహ్మద్ నసీర్,మహ్మద్ ఇర్ఫాన్ .అజర్ ,మొహీద్, జాకీర్,రెహమాన్ యూజర్,జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అవసరం మేరకు ఎరువులు వాడాలి



**చురకలు విలేకరి,మల్యాల,సెప్టెంబర్ 15 :** రైతులు అవసరం మేరకు ఎరువులు వాదాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ అన్నారు. సోమవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా అమ్మకాలు ఖచ్చితంగా ఈపాస్ మిషన్ ద్వారా జరగాలని, ప్రతి మండలానికి యూరియా ఇవ్వడం జరుగుతుందని, అవసరం మేరకు రైతులు యూరియాను వినియోగించాలని సూచించారు. ఎక్కువ మోతాదులో యూరియాను వినియోగించిన ప్రయోజనం ఉండదన్నారు. రైతులు నానో యూరియాను పిచికారి చేయడం వలన నుంచి దిగుబడులను పొందవచ్చన్నారు. వరి పంటకే కాకుండా మిగితా పంటలకు సైతం నానో యూరియాను వినియోగించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.చంద్ర దీపక్, సీఈవో ఆర్.శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ ఏర్పాటు

**-రాజకీయ ప్రాతినిధ్యం పెంపు ప్రధాన ఉద్దేశ్యం**
**-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**
**-ఇందిరాభవన్ లో ఘనంగా మహిళా కాంగ్రెస్ 41 ఆవిర్భావ వేడుకలు**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 15 :** మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ ఏర్పాటు జరిగిందని, మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని స్థానిక ఇందిరా భవన్ మహిళా కాంగ్రెస్ ఆవిర్భవించి 41 ఏళ్ళు పూర్తయినా సందర్భంగా మహిళా కాంగ్రెస్ జెండాను ఆవిషరించారు. అనంతరం మాట్లాడుతూ 1940 నుంచే మహిళా కాంగ్రెస్ ఆవిర్భావం కు అడుగులు పడ్డాయాని, 1952 లో కాంగ్రెస్ పార్టీకి మహిళా విభాగం ఏర్పాటు చేయబడినప్పటికి 1983 సంవత్సరం లో ముంబయి లో జరిగిన ఏ ఐ సిసి సమావేశం లో స్వతంత్ర సంస్థగా ఏర్పాటవగా, 1984 లో బెంగుళూరు లో జరిగిన జాతీయ సమావేశం లో మహిళా కాంగ్రెస్ ఒక ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి ఢిల్లీ నుండి మండల, పట్టణ స్థాయికి కాంగ్రెస్ విస్తరణ జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు మహిళా అభ్యున్నతీ తో పాటుగా ప్రజా సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేస్తూ, మహిళా ఆరోగ్యం దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 40 ఏళ్ల క్రితం మహిళ కాంగ్రెస్‌ను ప్రారంభించారని తెలిపారు.మహిళ సాధికారత, మహిళ చైతన్యం, ఆర్థిక ప్రోత్సాహకాలు, రాజకీయాలలో ఉన్నత పదవులు మహిళలకు ఇచ్చి గౌరవించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో 33% మహిళలకు సమర్థవంతంగా వినియోగించడంతో పాటుగా, కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు, నిరుపేద వర్గాల వరకు అవగాహనా కల్పించాలాని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు మహిళల ఆరోగ్యం, గౌరవం కాపాడడం పై కూడా మహిళా కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుందని, ఇందులో భాగంగా ప్రియదర్శిని ఉడాన్ యోజన ద్వారా పేద మహిళలకు శానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి చేసి, శుభ్రత అలవాట్లను ప్రోత్సాహించడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణంతక వ్యాధుల నివారనే లక్ష్యంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మహిళా సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిద్యం, సేవా నిరతి తో ముందుకు సాగుతున్న మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాల్సిన బాధ్యత ప్రతి సభ్యురాలిపై ఉందని, జిల్లాలో మరింత పటిష్టం కొరకు ప్రతి ఒక్కరూ తమవంతు తోడ్పాటును అందించాలని విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లాల సరిత, మేడిపల్లి మండల అధ్యక్షురాలు మ్యాదరి లక్ష్మి , లత , రూప, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ రంగానికి "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి చేయూత.. క్రీడా దుస్తులు పంపిణీ

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15 :** విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించవలసిన అవసరం ఎంతగానో ఉందని మరియు వారిని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటు వంటి పోటీలలో పాల్గొనేందుకు ఉత్సాహపరచాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత & వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో కొత్తపల్లి మండల ఎస్సీఎఫ్ కార్యదర్శి గన్నె లక్ష్మణ్ కి కొత్తపల్లి మండల పరిధిలోని పలు క్రీడాకారుల సౌకర్యార్థమై టీ షర్ట్ లను వారి సొంత నిధులతో వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పట్ల ఆసక్తి కల్పించడం కాకుండా వాటిలో పాల్గొనేందుకు తగిన వనరులతో పాటు ఉత్సాహాన్ని అందించవలసిన అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేస్తూ విద్యార్థులు వారికి ఇష్టమైనటువంటి క్రీడను ఎంపిక చేసుకొని అందులో నైపుణ్యం పొంది ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు.ప్రభుత్వం వారు సైతం క్రీడారంగానికి చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని వారి ప్రోత్సాహాన్ని దృష్టి లో పెట్టుకొని ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు సైతం క్రీడాకారులకు చేయూతనివ్వడానికై ఎల్లప్పుడూ సంసిద్ధతతో ఉంటుందని గుర్తు చేస్తూ వారి సౌకర్యార్థమై దానన్న రోజుల్లో వివిధ పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వబోతున్న కొత్తపల్లి మండల పరిధి లోని విద్యార్థుల సౌకర్యార్థమై టీ షర్టులను బహుకరించడం జరిగినదని వారు హర్షం వ్యక్తం చేశారు.క్రీడారంగా అభివృద్ధికై అల్ఫోర్స్ విద్యా సంస్థలు ముందంజలో ఉంటాయని మరియు అభివృద్ధికి వారు చేసే ప్రయత్నం చాలా విశిష్టమైనది గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు అల్ఫోర్స్ విద్యాసంస్థలు వారు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకున్నట్లయితే వారికి వివిధ స్థాయిలో ఉపాధి అవకాశాలు చాలా మెండుగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రిన్సిపాల్,క్రీడాసంఘాల ప్రతినిధులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 15 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం జిల్లా అధికారులతో పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021 ఫిబ్రవరి నుండి 27 వేల 580 దరఖాస్తులు రాగా 1810 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కోర్టు కేసుల వంటి కారణాలతో పరిష్కరించలేని ఇలాంటి దరఖాస్తులపై అర్జీదారుకు సమాచారం ఇస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. ఎక్కువ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు ఈ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులను ఆన్లైన్ లో విధిగా నమోదు చేయాలని అన్నారు.

**"ఉల్లాస్" నమోదులో ముందు వరుసలో కరీంనగర్**

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం ఉల్లాస్ లో భాగంగా జిల్లాలో 32వేల 777 మంది నమోదు లక్ష్యం నిర్ణయించగా 69 వేలా 958 మందిని ఈ కార్యక్రమంలో చేర్పించి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు, స్వయం సహాయక సంఘాల్లో బాలికలు, వయోవృద్ధులు, దివ్యాంగులను చేర్పించడం వంటి కార్యక్రమాల్లోనూ జిల్లా ముందు వరుసలో ఉంది. హైదరాబాద్ తర్వాత స్థానంలో కరీంనగర్ ఉంది. దీంతో సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈనెల 17 నుండి వచ్చే నెల 2 వరకు జిల్లాలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**"ప్రజావాణి"కి 387 దరఖాస్తులు**

"ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 387 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌ను కలిసిన టిఎన్జీవోలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 15 :**

జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బి. రాజు గౌడ్‌ను సోమవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమురేందర్ రెడ్డిల ఆధ్వర్యం లో ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంఅందించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. రాజు గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగులందరు సమన్వయంతో పనిచేస్తూ జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచడానికి కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండీ. సకీల్, కలెక్టరేట్ ఏఓ షాడబ్ హకీమ్, చెలుకలకృష్ణ, కృష్ణ చైతన్య, టిఎన్జిఒ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవీందర్, సుగుణాకర్, మధుకర్, ప్రమోద్,మమత, శైలజ, పవిత్ర,నారాయణ,సోహేల్, నాగరాజు, శ్యామ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇది బాధ్యతా రాహిత్య ప్రభుత్వం



**-యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే**
**-కాంగ్రెస్ పాలనపై ఈటల నిప్పులు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, సెప్టెంబర్ 15 :** రాష్ట్రంలో సి ఎం రేవంత్ రెడ్డి పాలన పేరుతో గారడీలు చేస్తున్నారని,విద్యార్థులు రి ఎంబర్స్మెంట్ రాక రోడ్డెక్కారని,మరోవైపు గ్రూప్ వన్ లో అవకతవకలు జరిగాయని, ఇంకో వైపు రైతులు ఎరువులు దొరక్క సతమతమవుతున్నారని మల్కాజిగిరి ఎంపీ, బిజెపి జాతీయ నేత ఈటల రాజేందర్ మండిపడ్డారు.సోమవారం హుజురాబాద్లోని మధువని గార్డెన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రేవంత్ రెడ్డి మాటలకూ చేతలకు పొంతన లేదని, అదరగొట్టి మీడియాను మేనేజ్ చేస్తూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోని డొల్లతనం బయట పడిందని,ప్రజలకు తెలిసిపోయిం దని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుతం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని, రూ. 9 వేలకోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని, విద్యార్థులు,కళాశాలలు,అధ్యాపకులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరూ రూపాయి కూడా రి ఇంబర్స్మెంట్ కింద చెల్లించలేదన్నారు.గురుకుల పాఠశాలల తీరు దయనీయంగా మారిందని,విద్యార్థుల కుసరైన ఆహారం అందడంలేదని, వారికి భద్రతాలేకుండా పోయింద న్నారు. ఎంతో కష్టపడి గ్రూప్ వన్‌కు నిరుద్యోగులు సన్నద్ధమైతే..అందులో అవకతవకలు జరిగాయని,లక్షలాది మంది అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన ఈటల వ్యక్తం చేసారు. వెంటనే గ్రూప్ వన్ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేసారు.రాష్ట్ర ప్రభుత్వం సీజను కంటే ముందే యూరియాను సమకూర్చుకోవడంలో తీవ్రంగా విఫలమైందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క,మాజీ నియోజకవర్గ ఇంచార్జి,గౌతమ్ రెడ్డి,న్యాయవాది బండి కళాధర్,వెంకట్ రెడ్డి,సంపత్ రావు,ముత్యం రావు,సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కరుణాకర్,సురేందర్ రాజు,సుదర్శన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, తిరుపతి కరుణాకర్, రత్నాకర్,సుమన్ ఎల్లాగౌడ్,కేశిరెడ్డి విజేందర్‌రెడ్డి,యాళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**"ఈటల" ప్రెస్ మీట్ కు హాజరుకాని "గంగాడి"**

బీజేపీ జాతీయ నేత హోదాలో, అలాగే మల్కాజిగిరి ఎంపీ హోదాలో సోమవారం హుజురాబాద్లో పలు కార్యక్రమాలకు,ప్రెస్ మీట్‌కు హాజరైన ఈటల రాజేందర్‌కు కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్వాగతం పలకలేదు.ఈటల కమలాపూర్,జమ్మికుంట,ఇల్లందకుంట, హుజురాబాద్‌తోపాటు గంగాడి సొంత మండలమైన వీణవంక మండలంలోనూ పర్యటించారు.ఈటల బండి సంజయ్ వర్గాల మధ్య విభేదాలు గతంలో బయటపడ్డాయి.గంగాడి సోమవారం స్థానికంగా ఉన్నప్పటికీ అయిష్టతతోనే, కావాలనే..ఈటల కార్యక్ర మానికి హాజరుకాలేదని ప్రచారం జరిగింది.